


# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి



సంపుటి: 1 | సంచిక: 206 | పేజీలు 14 | వెల 4/- | సోమవారం 28 జూలై 2025


## కర్మభూమిలో ఎదగండి..
# జన్మభూమి కోసం నిలవండి



### సింగపూర్ గర్వించదగ్గ దేశం... అమరావతి అభివృద్ధికి స్ఫూర్తి: సీఎం చంద్రబాబు

సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన దృష్టికోణం, దూకుడు, మరియు దూరదృష్టి - ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ స్టేజ్ పై నిలబెట్టే నూతన శకం ఆరంభానికి నాంది పలికాయి. ప్రవాస భారతీయులను "పెట్టుబడిదారులుగా మారండి - అభివృద్ధికి భాగస్వాములు కావండి" అని ఆయన చేసిన పిలుపు ప్రజల్లో స్ఫూర్తిని నింపింది. పోర్టుల ఆధారిత పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, క్వాంటం వ్యాలీలు, స్పోర్ట్స్ యూనివర్సిటీల దిశగా రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోంది. వెంకటేశ్వర ఆలయాలు ప్రపంచ రాజధానుల్లో ఏర్పాటు చేయాలన్న ఆధ్యాత్మిక దృష్టి - రాష్ట్ర అభివృద్ధి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది.

- తెలుగుజాతి ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా ప్రగల్భంగా విరాజిల్లుతోంది
- గత ప్రభుత్వం చేసిన నష్టం భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు మళ్ళీ రంగంలోకి
- సింగపూర్ - ఏపీ నేరుగా కలుపే విమాన సర్వీసులకు శ్రీకారం
- ప్రతి దేశ రాజధానిలో వెంకన్న ఆలయం.. ఆధ్యాత్మిక డిప్లమసీ పిలుపు
- పుట్టిన గడ్డకు పెట్టుబడుల రూపంలో సేవ చేయండి: తెలుగు డయాస్పొరాకు పిలుపు
- పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన తెలుగు ప్రజలు.. పీ4లో భాగస్వామ్యానికి వేదిక
- ప్రధాని నరేంద్ర మోదీకి ప్రశంసల పుష్పాంజలి.. దేశానికి సరైన నాయకుడు




## ప్రపంచానికి బ్రాండ్ ఏపీ

- ఎన్ఆర్ఐలు మా శక్తి, సీబీఎన్ మా గుర్తింపు

- మీరు ఎన్నారైలు కాదు.. ఎంఆర్ఐలు
- సింగపూర్ నుంచే అధిక ఎఫ్‌డీఐ
- ఇప్పుడు వాటిని ఏపీకి మార్చే సమయం
- 5 ఏళ్ల నష్టాన్ని వడ్డీతో సహా వెనక్కు తిప్పుతాం: లోకేష్ శబ్దం
- 20 లక్షల ఉద్యోగాలు - ఇదే మా నినాదం, ఇదే మా విధానం
- పీ4 ద్వారా పేదరిక నిర్మూలనలో మీ పాత్ర కీలకం
- సింగపూర్ డయాస్పోరాలో గర్జించిన బ్రాండ్ సీబిఎన్ సంకేతం
- ప్రపంచాన్ని శాసిస్తున్న తెలుగు శక్తి.. రాష్ట్రాన్ని నెంబర్1 చేయాలన్న సంకల్పం
- సింగపూర్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్

## ఏపీ.. గ్లోబల్ పెట్టుబడులకు గేట్‌వే!

- కొత్త పాలసీలతో పెట్టుబడులకు అనుకూల వాతావరణం
- సింగపూర్‌లో హైకమిషనర్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- సీబీఎన్ బ్రాండ్‌కు సింగపూర్‌లో ప్రత్యేక గుర్తింపు: హైకమిషనర్
- డిఫెన్స్, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్‌కి విస్తృత అవకాశాలు
- ఏపీ టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో డిమాండ్
- అమరావతిలో క్వాంటం వ్యాలీ
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్




## ఏపీని ఆకర్షిస్తున్న గ్లోబల్ ఇన్‌ఫ్రా దిగ్గజాలు



- ఏపీ హౌసింగ్‌లో సుర్బానా జురాంగ్ ఆసక్తి
- గృహ నిర్మాణాల్లో భాగస్వామ్యం కావాలన్న సీఎం ఆహ్వానం
- ఇన్‌ఫ్రా, లాజిస్టిక్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం
- ఎవర్సెండై: విశాఖలో ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీ ప్రతిపాదన
- ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు పై చర్చ
- అమరావతి ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలన్న ఆసక్తి
- బుర్జ్ ఖలీఫా లాంటి ప్రాజెక్టుల అనుభవంతో ఎవర్సెండై ముందుకు
- పెట్టుబడులకు అనుకూల వాతావరణంగా ఏపీని వివరించిన సీఎం
- టెక్నికల్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఐఐటీ, ఐఐఐటీ భాగస్వామ్యం చర్చలో
- తొలి రోజే సీఎం చంద్రబాబు బిజీ షెడ్యూల్

## ఆంధ్రాకి ప్రపంచ పుంతలు

- సింగపూర్‌లో సీఎం చంద్రబాబుకు వ్యాపార భేటీల మేళం
- రెండో రోజు పర్యటనకు సీఎం సన్నద్ధం
- పోర్టులు.. క్రీడలు.. నగరాలపై అంతర్జాతీయ చర్చలు
- ఎయిర్‌బస్, హనీవెల్, ఎవర్వోల్ట్‌తో కీలక సమావేశాలు
- బిజినెస్ ఫోరమ్ రోడ్‌షోలో సీఎం ప్రసంగానికి ఆసక్తి

## తెలుగు తేజం సింగపూర్‌లో దిగ్విజయం!

- ఐదు దేశాల తెలుగువారి గ్రాండ్ గ్యాథరింగ్
- సింగపూర్ వన్ వరల్డ్ స్కూల్ ఆడిటోరియం కిక్కిరిసింది
- 5 గంటల పాటు ఉత్సాహభరిత పండుగలా - వేడుక
- 2,500 మందితో ఫోటోలు
- సీఎంని చూసేందుకు ఎగబడిన ప్రవాసులు

ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు

సాంప్రదాయ వస్త్రధారణతో మహిళల ఆకర్షణ



## కర్మభూమిలో ఎదగండి..

# జన్మభూమి కోసం నిలవండి

- **సింగపూర్ గర్వించదగ్గ దేశం... అమరావతి అభివృద్ధికి స్ఫూర్తి**
- **తెలుగుజాతి ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా ప్రగల్భంగా విరాజిల్లుతోంది**
- **గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దేందుకే సింగపూర్ వచ్చా: సీఎం**
- **సింగపూర్ - ఏపీ నేరుగా కలుపే విమాన సర్వీసులకు శ్రీకారం**
- **ప్రతి దేశ రాజధానిలో వెంకన్న ఆలయం.. ఆధ్యాత్మిక డిప్లమసీ పిలుపు**
- **పుట్టిన గడ్డకు పెట్టుబడుల రూపంలో సేవ చేయండి: తెలుగు డయాస్పోరాకు సీఎం చంద్రబాబు పిలుపు**
- **పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన తెలుగు ప్రజలు.. పీ4లో భాగస్వామ్యానికి వేదిక**
- **ప్రధాని నరేంద్ర మోదీకి ప్రశంసల పుష్పాంజలి.. దేశానికి సరైన నాయకుడు**

**సింగపూర్, జులై 27(ఎల్లో సింగం):** విదేశాల్లో స్థిరపడి.. సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్ ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాలను మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిరపడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి.. గట్టిగా తెలుగులో మాట్లాడితే అక్కడున్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే పోగయ్యే పరిస్థితి వచ్చేసింది. ప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. నాదెళ్ల సత్య లాంటి వాళ్లు మైక్రో సాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అందిస్తూ.. మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్ లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు. తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో.. ఆ దేశం వారికి కర్మభూమి..అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పని చేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళ్లు మరువ కూడదు. భారతదేశం.. ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పని చేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారత దేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు.. ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం.. పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలుస్తాను." అని సీఎం చెప్పారు.

### గత ప్రభుత్వ నిర్వాకం వల్ల సింగపూర్ తో గ్యాప్ వచ్చింది

"సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం.. గౌరవం. నీతి, నిజాయితీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వెర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళ్తారు.. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది. నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది.. రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా.. తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రాయాన్ని సింగపూర్ ప్రభుత్వంలో.. సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్ కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను. సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు..మీ మీద కూడా ఉంది." అని చంద్రబాబు భావోద్వేగంగా స్పందించారు.

### పీ4కు సహకరించండి.. పెట్టుబడులతో రండి

"గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు ఎక్కువగా నిర్మించుకోవచ్చు. పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్ద ఎత్తున నెలకొల్పవచ్చు. ఏపీలో 20 పోర్టులు వస్తాయి..15-20 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. అద్భుత అభివృద్ధికి ఆస్కారం ఉంది. భారత దేశానికే లాజిస్టిక్స్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పెట్టుబడులు పెట్టేలా ..సర్వీస్ ప్రొవైడర్లుగా ఉండొచ్చు.. మీరు ఏం చేయాలనుకున్నా.. పూర్తిగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఒకప్పుడు తెలుగు వారు విదేశాల్లో ఉద్యోగులుగా మాత్రమే ఉండేవారు. కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారు. ఆయా దేశాల్లో తెలుగు వాళ్లు ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచన చేస్తాం. ఎన్నార్టీ విభాగం ద్వారా సేవలు అందిస్తాం. ఐటీనే కాదు.. పారిశ్రామికవేత్తలను కూడా ప్రమోట్ చేస్తాను. వివిధ దేశాల్లోని పారిశ్రామికవేత్తలతో తెలుగు పారిశ్రామికవేత్తలను భాగస్వాములు చేసేందుకు ప్రయత్నిస్తాం. వారి మధ్య ఎంఓయూలు కుదుర్చుకునేలా చొరవ తీసుకుంటాం. పారిశ్రామిక వేత్తలను ఏపీ గౌరవిస్తుంది.

తరువాయి 3లో..


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# ఏపీ.. గ్లోబల్ పెట్టుబడులకు గేట్‌వే!

- కొత్త పాలసీలతో పెట్టుబడులకు అనుకూల వాతావరణం
- సింగపూర్‌లో హైకమిషనర్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- సీబీఎన్ బ్రాండ్‌కు సింగపూర్‌లో ప్రత్యేక గుర్తింపు: హైకమిషనర్
- డిఫెన్స్, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్‌కి విస్తృత అవకాశాలు
- ఏపీ టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో డిమాండ్
- అమరావతిలో క్వాంటం వ్యాలీ
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్




**సింగపూర్, జూలై 27(ఎల్లో సింగం):** పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ కు చెందిన కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ ఆంబులే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి  భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్,  సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలపై తెలియజేశారు. భారత్‌తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ అంబులే వివరించారు.  భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని అన్నారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యాయన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అలాగే ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను భారత హై కమిషనర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం వివరించారు. అలాగే ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకించి రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు.

సింగపూర్ నుంచి భారత్‌కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనల్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**ఏపీ టెక్ నిపుణులకు ప్రత్యేక డిమాండ్**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థుల్ని, టెక్ నిపుణుల్ని ఆకర్షిస్తున్నాయని స్పష్టం చేశారు.  ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు. సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ఆయన వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు  హాజరయ్యారు.

## కర్మభూమిలో ఎదగండి..

# జన్మభూమి కోసం నిలవండి

2వ పేజీ తరువాయి...

సంపద సృష్టిస్తేనే.. ప్రభుత్వానికి ఆదాయం.. ఇది జరిగితేనే సంక్షేమం చేయగలం. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విదేశాల్లో ఉన్న తెలుగు వారు మా కోసం పని చేశారు. చేయని తప్పుకు 53 రోజులు జైల్లో ఉన్నాను. దేశ విదేశాల్లో నా కోసం పనులు వదిలిపెట్టి ఆందోళనలు చేశారు. నా గురించి విదేశాల్లో స్థిరపడ్డ తెలుగువాళ్లు పడిన ఆందోళన.. తపన.. నేను ఎన్నటికీ మరువలేను. ఎన్నికల్లో కూడా స్వచ్ఛంధంగా వచ్చి పార్టీ కోసం పని చేశారు. వారి రుణాన్ని నేను తీర్చుకోలేను." అని చంద్రబాబు నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు.

**ఏపీలో వెంకన్న ఉండడం మన అదృష్టం**

"బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలున్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి.  సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం.

సింగపూర్ లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారత హైకమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను." అని చంద్రబాబు చెప్పారు.

**సరైన నాయకుడు ప్రధాని మోదీనే**

"ప్రస్తుతం భారత దేశానికి ప్రజలే ఆస్తి. గతంతో పోల్చుకుంటే ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి గౌరవం పెరిగింది. ఈ సమయంలో దేశానికి సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో చాలా మంది ప్రధానులు..చాలా మంది సీనియర్ లీడర్లను చూశాను. రైట్ టైమ్, రైట్ ప్లేస్, రైట్ లీడర్ నరేంద్ర మోదీ. మోదీ మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో మోదీ ప్రపంచంలోనే పాపులర్ లీడరుగా నెంబర్-1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత మోదీ వల్లే వచ్చింది. ఇలాంటి సమయంలో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి. నరేంద్ర మోదీ వికసిత్ భారత్ నినాదంతో వెళ్తున్నారు. నేను స్వర్ణాంధ్ర సంకల్పంతో ముందుకెళ్తున్నాను." అని అన్నారు.

ఈ సమావేశంలో పాల్గొన్న సింగపూర్ భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ.. తెలుగు డయాస్పొరా కార్యక్రమం చూస్తోంటే.. చంద్రబాబు రాక కోసం సింగపూర్ లోని తెలుగు ప్రజలు చాలా కాలంగా వేచి చూస్తున్నట్టుందని అన్నారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంగా ఉంటుందని చెప్పారు. భారత దేశ, ఏపీ టూరిజం అభివృద్ధికి సింగపూరులో సెటిల్ అయిన తెలుగు వాళ్లు పనిచేయాలని సూచించారు. ఆద్యంతం సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవికుమార్ తదితరులు  పాల్గొన్నారు.

# ఏపీని ఆకర్షిస్తున్న గ్లోబల్ ఇన్‌ఫ్రా దిగ్గజాలు






- ❑ ఏపీ హౌసింగ్‌లో సుర్బానా జురాంగ్ ఆసక్తి
- ❑ గృహ నిర్మాణాల్లో భాగస్వామ్యం కావాలన్న సీఎం ఆహ్వానం
- ❑ ఇన్‌ఫ్రా, లాజిస్టిక్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం
- ❑ ఎవర్సెండై: విశాఖలో ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీ ప్రతిపాదన
- ❑ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు పై చర్చ
- ❑ అమరావతి ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలన్న ఆసక్తి
- ❑ బుర్జ్ ఖలీఫా లాంటి ప్రాజెక్టుల అనుభవంతో ఎవర్సెండై ముందుకు
- ❑ పెట్టుబడులకు అనుకూల వాతావరణంగా ఏపీని వివరించిన సీఎం
- ❑ టెక్నికల్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ఐఐటీ, ఐఐఐటీ భాగస్వామ్యం చర్చలో
- ❑ తొలి రోజే సీఎం చంద్రబాబు బిజీ షెడ్యూల్

**సింగపూర్, జూలై 27(ఎల్లో సింగం):**
ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్టు గ్లోబల్ అర్బన్ ఇన్‌ఫ్రా కంపెనీ సుర్బానా జురాంగ్ స్పష్టం చేసింది. సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబుతో ఆ సంస్థ ప్రతినిధి చెర్‌ఎక్లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో గృహ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు ముందుకు రావాలని సీఎం సుర్బానా సంస్థను ఆహ్వానించారు. ఏపీలో హౌసింగ్ ఫర్ ఆల్ ప్రాజెక్టులో భాగం కావాలని సీఎం సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించామని ముఖ్యమంత్రి ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 20 పోర్టులు, 15 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయని.. లాజిస్టిక్ హబ్ గా ఏపీ తయారవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాంతాలను ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌లుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఆలోచనలను వారి ముందుంచారు.

**ఏపీలో పెట్టుబడికి ఎవర్సెండై ఆసక్తి**

మలేషియాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవర్సెండై కార్పొరేషన్ భెర్హాద్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తాన్‌శ్రీ ఏ. కె. నాథన్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు.

ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అంశంపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. ఈ ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీని విశాఖ లేదా కృష్ణపట్నం లో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఎవర్సెండై ఛైర్మన్ వివరించారు. దాదాపు 2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఎవర్సెండై ప్రతిపాదించింది.


ఈ కొత్త ఫ్యాక్టరీను వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాలను రవాణా చేసేందుకు వీలుగా ఎవర్సెండై ఆలోచన చేస్తోంది.

ప్రతిపాదిత పెట్టుబడి ద్వారా రాష్ట్రానికి పరిశ్రమల్లో వృద్ధి, ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. అటు అమరావతి రాజధాని నిర్మాణంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం అవుతామని ఎవర్సెండై ఆసక్తిని తెలిపింది. అలాగే రాష్ట్రంలోని ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీ సిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ సెంటర్ స్థాపనపైనా ఎవర్సెండై ఛైర్మన్ ముఖ్యమంత్రితో చర్చించారు. గతంలో బుర్జ్ ఖలీఫా, పెట్రోనాస్ టవర్ సహా చెన్నైలోని డీఎల్‌ఎఫ్ డౌన్ టౌన్ తారామణి ప్రాజెక్టు, గుజరాత్ లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఫ్యాబ్రికేషన్ పనుల్లోనూ పాల్గొన్నట్టు ఎవర్సెండై వివరించింది.

# తెలుగు తేజం సింగపూర్‌లో దిగ్విజయం!


- ఐదు దేశాల తెలుగువారి గ్రాండ్ గ్యాథరింగ్
- సింగపూర్ వన్ వరల్డ్ స్కూల్ ఆడిటోరియం కిక్కిరిసింది
- 5 గంటల పాటు ఉత్సాహభరిత పండుగలా.. వేడుక
- 2,500 మందితో ఫోటోలు
- సీఎంని చూసేందుకు ఎగబడిన ప్రవాసులు
- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు
- సాంప్రదాయ వస్త్రధారణతో మహిళల ఆకర్షణ
- డయాస్పోరా దృశ్యాలు సీఎం చే స్వీకరించబడ్డాయి







**సింగపూర్, జూలై 27(ఎల్లో సింగం):**
సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. దాదాపు ఐదు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి సింగపూర్‌తో సహా సమీప ఐదు దేశాల్లోని తెలుగువారు, ఎన్‌ఆర్‌ఐలు పెద్దఎత్తున తరలివచ్చారు. సభా నిర్వహణ కోసం నిర్వహకులు తీసుకున్న వన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియం తరలివచ్చిన తెలుగువారితో నిండిపోయింది. ఊహకుమించి వచ్చిన తెలుగువారితో ఆడిటోరియం నిండిపోయింది. దీంతో అనుబంధంగా ఉన్న మరో ఆడిటోరియంలోకి సభికులను నిర్వాహకులు తరలించారు. తెలుగు ప్రజల ఆనందం, సంతోషాల నడుము సుమారు ఐదు గంటల పాటు పండుగలా డయాస్పోరా కార్యక్రమం సాగింది. 4వ సారి ముఖ్యమంత్రిగా విజయం సాధించిన తర్వాత తొలిసారి సింగపూర్‌కు సీఎం చంద్రబాబు వస్తున్నారన్న సమాచారంతో భార్యాపిల్లలు, స్నేహితులతో కలిసి ఎన్‌ఆర్‌ఐలు డయాస్పోరాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించిన ముఖ్యమంత్రి... కార్యక్రమం అనంతరం దాదాపు 2,500 మందితో ఫోటోలు దిగారు. రెండున్నర గంటలపాటు ఓపిగ్గా నిలబడి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ చంద్రబాబు ఫోటోలు దిగారు. ఫోటో దిగలేదన్న నిరూత్సాహం ఎవ్వరిలో లేకుండా ఉండేలా వేదికపైనే ఉండి ప్రతి కుటుంబం ఫోటోలు దిగేలా మంత్రి నారా లోకేష్ సహకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో వారి అభిప్రాయాలను, సమస్యలను తెలుగువారు పంచుకున్నారు. పిల్లలతో సహా తెలుగు సాంప్రదాయంతో డయాస్పోరా కార్యక్రమానికి హాజరైన మహిళలను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.



# ఆంధ్రాకి ప్రపంచ పుంతలు

- సింగపూర్‌లో సీఎం చంద్రబాబుకు వ్యాపార భేటీల మేళం
- రెండో రోజు పర్యటనకు సీఎం సన్నద్ధం
- పోర్టులు.. క్రీడలు.. నగరాలపై అంతర్జాతీయ చర్చలు
- ఏయిర్‌బస్, హనీవెల్, ఎవర్వోల్ట్‌తో కీలక సమావేశాలు
- బిజినెస్ ఫోరమ్ రోడ్‌షోలో సీఎం ప్రసంగానికి ఆసక్తి
- స్మార్ట్ లాజిస్టిక్స్‌కు ఏపీ కేంద్రంగా మారనున్నదా?

సింగపూర్, జూలై 27(ఎల్లో సింగం) : ఐదు రోజుల పర్యటన కోసం సింగపూర్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం రెండోరోజు పర్యటనలో సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సహా... పలు సంస్థల అధిపతులతో సమావేశం కానున్నారు. నగరాల అభివృద్ధి, క్రీడలు, పోర్ట్ ఆధారిత పరిశ్రమలపై వారితో చర్చిస్తారు. భారత కాలమాన ప్రకారం ఉదయం 7 గంటలకు ట్రెజరీ బిల్డింగ్‌లో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టాన్ సీ లెంగ్‌తో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పారిశ్రామిక సహకారంపై చర్చిస్తారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్‌బస్ సంస్థ ప్రతినిధులు కృతీవాస్, వేంకట్ కట్కూరితోనూ... అలాగే ఉదయం 9 గంటలకు హనీవెల్ సంస్థ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరిగే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాల వైపు మరలడం : కార్మిక శక్తిని వేగవంతం చేయడం' (From Skills to Competencies: Accelerating Workforce Transformation) అనే అంశంపై చర్చిస్తారు. ఇందులో నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్, నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్శిటీ, సింగపూర్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ & డిజైన్ విద్యార్థులు పాల్గొంటారు. 11 గంటలకు ఎవర్వోల్ట్ చైర్మన్ మిస్టర్ సైమన్ టాన్‌తో సమావేశం అవుతారు.

### అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం :

మధ్యాహ్నం 11.30కు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి ప్రణాళికలు అనుసంధానించే అంశంపై దృష్టి పెడతారు. మధ్యాహ్నం 1 గంటకు టుయాస్ పోర్ట్ సైట్‌లో పర్యటిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో పోర్ట్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి, స్మార్ట్ లాజిస్టిక్స్, భారీగా తయారీ, ఎగుమతి మౌలిక సదుపాయాలపై పీఎస్ఏ సీఈవో విన్సెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక చర్చలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్ షోకు హాజరవుతారు. సింగపూర్, అంతర్జాతీయ పెట్టుబడిదారుల సమక్షంలో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీతో ప్రత్యేక సమావేశం జరగనుంది. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి, పెట్టుబడులపై ఇరువురు చర్చిస్తారు.

# ప్రపంచానికి బ్రాండ్ ఏపీ

*- ఎన్ఆర్ఐలు మా శక్తి, సీబీఎన్ మా గుర్తింపు!*

- మీరు ఎన్నారైలు కాదు.. ఎంఆర్ఐలు
- సింగపూర్ నుంచే అధిక ఎఫ్‌డీఐ
- ఇప్పుడు వాటిని ఏపీకి మార్చే సమయం
- 5 ఏళ్ల నష్టాన్ని వడ్డీతో సహా వెనక్కు తిప్పుతాం: లోకేష్ శబ్దం
- 20 లక్షల ఉద్యోగాలు - ఇదే మా నినాదం, ఇదే మా విధానం"
- పీ4 ద్వారా పేదరిక నిర్మూలనలో మీ పాత్ర కీలకం
- సింగపూర్ డయాస్పోరాలో గర్జించిన బ్రాండ్ సీబిఎన్ సంకేతం
- ప్రపంచాన్ని శాసిస్తున్న తెలుగు శక్తి.. రాష్ట్రాన్ని నెంబర్1 చేయాలన్న సంకల్పం
- సింగపూర్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్



సింగపూర్, జూలై 27(ఎల్లో సింగం): అయిదేళ్ల వైఎస్సార్ సిపి పాలనలో ఎపి ఎంతలా నాశనమైందో మీకు తెలుసు, పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు. చంద్రబాబు గారి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి. మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఎపిఎన్ఆర్ టి ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేష్ అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎన్నారైలే మా బ్రాండ్ అంబాసిడర్లు..రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐ లంతా భాగస్వాములు కావాలి. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. మన దేశానికి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో సింగపూర్ నుంచే అధికశాతం ఉంటాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం మొత్తం 81.04 బిలియన్ల డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టబడులు వస్తే, అందులో సింగపూర్ నుంచే దాదాపు 14.94 బిలియన్ల డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తం ఎఫ్ డిఐలలో సింగపూర్ నుండి 19శాతం ఉన్నాయి. ఈ పెట్టుబడుల్లో అధికశాతం ఏపీకి వస్తే మన రాష్ట్రం మరో సింగపూర్ అవుతుంది. సింగపూర్, మలేషియా, థాయిలాండ్, వియత్నాం, ఫిలిప్పీన్స్, హాంకాంగ్, ఇండోనేషియా, జకార్తా & బాలిలో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు మేమున్నాం. ఎపిఎన్ఆర్ టి ద్వారా మీ సమస్యలు పరిష్కరించడంతో పాటు మన తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి మేము పనిచేస్తున్నాం. ఇకడ ఉద్యోగులుగా ఉన్న మీలో చాలా మంది మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యాజమానులుగా మారడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. మీరు స్టార్టప్ లు పెట్టాలన్నా, పరిశ్రమలు పెట్టాలన్నా ఈడిబి సేవలు ఉపయోగించుకోండి. మన రాష్ట్రం మీకు సాదర స్వాగతం పలుకుతోంది.

### మీరు ఎన్ఆర్ఐలు కాదు...ఎంఆర్ఐలు

నాకు ఇష్టమైన, నేను స్ఫూర్తి పొందిన నాయకుల్లో లీ కువాన్ యూ ఒకరు. 31 ఏళ్లు నిరంతరంగా ప్రధాన మంత్రిగా పనిచేసి ఒక్క మత్స్యకార గ్రామాన్ని గ్లోబల్ ఎకనమిక్ పవర్ హౌస్ గా మార్చారు. సింగపూర్ లో తెలుగు వారి ఉత్సాహం సూపర్. ఎయిర్ పోర్ట్ లో ల్యాండ్ అయిన దగ్గర నుండి తెలుగు ప్రవాసుల సమావేశం వరకు ఎక్కడ చూసిన తెలుగువాళ్లే. నేను సింగపూర్‌లో ఉన్నానా లేక సింహాచలంలో ఉన్నానా అని సందేహం వచ్చింది. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన తెలుగు వారి ఆధిపత్యమే కనిపిస్తోంది. ఇక్కడికి వచ్చాక కూడా నాకో విషయం అర్థం అయింది. సింగపూర్ ని శాసించేది కూడా తెలుగువాళ్లే. అందరూ మిమ్మల్ని ఎన్నారైలు అంటారు అంటే ప్రవాస భారతీయులు. కానీ నా మనసులో ఎప్పుడు మీరు ఎంఆర్ఐలే... MRI అంటే అత్యంత విశ్వసనీయ భారతీయులు (Most Reliable Indians).

### తెలుగువారిని ప్రపంచపటంలో నిలిపిన సిబిఎన్

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టిడిపి. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది విశ్వ విఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్. తెలుగు వారిని ప్రపంచపటంలో నిలబెట్టింది మన బ్రాండ్ సిబిఎన్. చంద్రబాబు ఆరోజు ఐటీ అంటే కంప్యూటర్లు తిండి పెడతాయా అని కొందరు విమర్శలు చేసారు. చంద్రబాబు ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసినప్పుడు కూడా విమర్శించారు. కానీ ఈ రోజు ఆ కంప్యూటర్లతోనే తెలుగు వాళ్ళు ప్రపంచాన్ని శాసిస్తున్నారు. ఆది విజనరీ అంటే... అదీ సిబిఎన్ బ్రాండ్. ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల మంది తెలుగు ప్రవాస భారతీయులు ఉన్నారు. ఒక్క ఫార్ ఈస్ట్ లోనే 3 లక్షల మంది ఉన్నారు. సింగపూర్ లో జరుగుతున్న ఈ తెలుగు ప్రవాసుల సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుండి పెద్ద ఎత్తున తెలుగువారు తరలి వచ్చారు... ఆదీ మన శక్తి.

### ఎన్నికల్లో ఎన్ఆర్ఐల కీలకపాత్ర

కష్టపడి చదువుకొని విదేశాల్లో సెటిల్ అయ్యారు. ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణిస్తూ తెలుగువారు సత్తా చాటుతున్నారు. మనిషి సింగపూర్ లో, మలేషియాలో ఉన్నా... మీ మనసంతా ఎప్పుడూ మన రాష్ట్రం పైనే ఉంటుంది. రాష్ట్రం పై మీకు ఎంత ప్రేమ ఉందో గత ఎన్నికల్లో చూసాను. రాష్ట్రంలో సైకో పాలన పోవాలని ప్రపంచంలో ఉన్న తెలుగు వారంతా ఏకమయ్యారు.

చంద్రబాబుని అరెస్ట్ చేసి 53 రోజులకి జైలులో పెట్టినపుడు బాధపడ్డాం. రాష్ట్రం కోసం, ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తిని అన్యాయంగా జైల్లో పెట్టారు... ఇటువంటి రాజకీయాలు అవసరమా అని బ్రాహ్మణి నాతో అంది. అప్పుడు నేను కూడా ఆలోచనలో పడ్డాను. కానీ అదే రోజు హైదరాబాద్‌లో ఉన్న ఐటీ నిపుణులు అంతా కలిసి ఒక భారీ కాన్సెర్ట్ నిర్వహించారు. ఆయనని జైలులో పెట్టిన 53 రోజులు వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారు రోడ్ల పైకి వచ్చి నిరసన తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మీరంతా సెలవలు పెట్టి మరీ రాష్ట్రానికి వచ్చి పని చేసారు. కూటమి ప్రభుత్వం 94% స్ట్రైక్ రేట్‌తో 164 సీట్లు గెలవడంలో ఎన్ఆర్ఐలు కీలక పాత్ర పోషించారు. ఎన్ఆర్ఐలకు 4ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి గెలిపించుకున్నాము, నామినేటెడ్ పోస్టులు కూడా ఇచ్చాం.

### మన బ్రాండ్ సిబిఎన్!

ప్రతి దేశానికి, ప్రతి వస్తువుకి ఒక బ్రాండ్ ఉంటుంది.. సింగపూర్ అంటే అభివృద్ధి. ఏపీలో అభివృద్ధి అంటే సిబిఎన్.. ఇది మన బ్రాండ్. సిబిఎన్ బ్రాండ్‌తో ప్రపంచంలో ఎక్కడికెళ్లినా పెట్టుబడులు వస్తాయి. బ్రాండ్ ఎపి ప్రమోషన్ కోసం మేము ఇక్కడికి వచ్చాం. రాష్ట్రానికి పెట్టుబడులను సాధించే మా ప్రయత్నాలకు మీ సహకారం అవసరం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు రోల్ మోడల్ సింగపూర్‌ని ఆదర్శంగా తీసుకుని నూతన పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నాం. మన ఏపీ రాష్ట్రానికి అపారమైన వనరులు ఉన్నాయి. మన రాష్ట్రం లో అభివృద్ధికి అవకాశాలు చాలా ఉన్నాయి. దాదాపు 1000 కిలోమీటర్లకి పైగా తీర ప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలు, హైవేలు, నౌకాశ్రయాలు, భూములు కనెక్టివిటీ ఉన్న మన రాష్ట్రం పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ కానుంది. క్వాంటం వ్యాలీతో ప్రపంచమే మన వైపు చూస్తుంది. టిసిఎస్, కాగ్నిజెంట్, ఎఎన్ఎస్ఆర్, సత్వ, సిఫీ, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు ఎపికి వస్తున్నాయి. ఎస్ఆర్ఎం, విట్, అమృత లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు రాష్ట్రానికి వచ్చాయి. బిట్స్ పిలానీ త్వరలోనే రాష్ట్రానికి రానుంది.

### ఉద్యోగాల కల్పనే మన నినాదం!

మానవవనరులు, మౌలిక సాదుపాయాలున్న మన రాష్ట్రానికి పెట్టుబడుల ప్రతిపాదనలతో రండి... అనుమతులు తీసుకొని వెళ్లండి... యువతకు ఉద్యోగాలను కల్పించండి... 20 లక్షల ఉద్యోగాల కల్పన - ఇదే మన నినాదం... ఇదే మన విధానం. అప్పట్లో చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో జన్మభూమి కార్యక్రమానికి ఎన్నారైలు అండగా నిలిచారు. నేడు జీరో పావర్టీ లక్ష్యంగా చంద్రబాబు తలపెట్టిన P4కి ఎన్నారైల సహకారం కోరుతున్నాం. పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవాలన్నదే చంద్రబాబు గారి కోరిక. ఆరోగ్యవంతమైన, సంపన్నవంతమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం మనమంతా కలిసి పని చేద్దాం. P4 లో మార్గదర్శిగా చేరండి.. పేద కుటుంబాలకు ఆసరాగా నిలవాలని తెలిపారు.

### డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి!

ఒకేరాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. రాష్ట్రంలో ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తోంది, కేంద్రంలో నరేంద్ర మోడీజీ, ఎపిలో చంద్రబాబు నేతృత్వంలో పనిచేస్తున్నాం. అయిదేళ్లలో నష్టపోయిందంతా వడ్డీతో సహా తీసుకొస్తాం. ఇతరదేశాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎంఎస్ఎంఇ కంపెనీలను కూడా ప్రోత్సహిస్తాం, ప్రపంచవ్యాప్తంగా 80శాతం ఉద్యోగాలు ఎంఎస్ఎస్ఈల ద్వారానే వస్తున్నాయి. టిసిఎస్ లో 35శాతం తెలుగువారు పనిచేస్తున్నారు, అందుకే ఎపికివస్తున్నామని టాటా చైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారు. శాసనసభ్యుల్లో 50శాతం మంది కొత్తవారు ఉన్నారు, మంత్రివర్గంలో 17మంది కొత్తవారు, మీరంతా సహకరిస్తే ఎపిని నెం.1గా తయారుచేస్తాం. అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు తీయిస్తాం. ఈరోజు నా జీవితంలో మర్చిపోలేని రోజు. సింగపూర్ లో ఇంతమంది తెలుగువారు రావడం ఎప్పుడూ చూడలేదు. ఇక్కడ ఉన్నవారిలో ఒక ఎనర్జీ కనపడుతోంది, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న కసి మీలో ఉంది. ఎపి ఎన్ ఆర్ టి 2.0 ప్రారంభించాం, ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలున్నా ఎపిఎన్ఆర్ టి మీకు అండగా ఉంటుంది. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు భారత్ భూభాగంలో వచ్చినపుడు మొదటిసారి దేశప్రధాని ఉగ్రవాదుల క్యాంప్ పై మెరుపుదాడులు చేయించారు. ఆ దాడుల్లో మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్ వీరమరణం పొందారు, అంతకు ముందు నాకు ఏదైనా అయితే ఆయన దేశం నావెనుక ఉంటుందని మురళీ నాయక్ చెప్పారు. అటువంటి జవానుకు మనమంతా నివాళులర్పించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

# సంక్షేమం,అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

### సంతబొమ్మాళి మండల పరిధిలో రూ. 3 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి





సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు వంటివని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం సంతబొమ్మాళి మండలం వడ్డి వాడ, జొన్నలపాడు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. జొన్నలపాడు గ్రామ దేవత గుడి నుంచి స్మశాన వాటికకు అంచనా వ్యయం రూ.29 లక్షలు కాగా అందులో రూ.18 లక్షలతో సిమెంట్ రోడ్లు , కాలువల నిర్మాణానికి , రూ .20 లక్షలతో నిర్మించిన అంతర్గత రోడ్లు,కాలువలు, ఎం.పి.పి.స్కూల్ నుండి బూర్ల కొండ వరకు రూ.73 లక్షలతో నిర్మించిన రోడ్లు, కాలువలను,వడ్డివాడ గరీబుల గడ్డపై గల క్రాస్ రెగ్యులేటరీ మరమ్మత్తులు, కాకరాపల్లి ఆధునీకరణ పనులను ప్రారంభించారు. వడ్డివాడ గ్రామంలో వాటర్ ట్యాంక్ నుండి రైస్ మిల్లు వరకూ రూ.25 లక్షలతో, జొన్నలపాడు గ్రామం లో అంచనా వ్యయం రూ.100 లక్షలతో, రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అడుగు ప్రజా శ్రేయస్సేలక్ష్యంగాముందుకుసాగుతు న్నారని పేర్కొన్నారు వడ్డివాడ, జొన్నలపాడు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమ య్యాయని, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, ఇటువంటి పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిరంతరాయంగా శ్రమిస్తు న్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తూ ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలెక్కి స్తున్నారన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ దిశగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తూ ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలెక్కి స్తున్నారన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ దిశగా ఆలోచన చేస్తూ మరోవైపు పరిశ్రమలు నెలకొల్పి,నూతన పెట్టుబడు లను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ లు, తల్లికి వందనం పథకాల ద్వారా తల్లులకు నగదును బదిలీ చేసి ప్రజల మన్నన పొందామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని, ఈ ఏడాది ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలు కాబోతుందని, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ నగదు పడతాయని తెలిపారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న భవిష్యత్ తరాల కోసం ముఖ్యమంత్రి అభివృద్ధి బాటలు వేస్తున్నారన్నారు. పి4 కార్యక్రమంతో పేదలు ఆర్థిక సాధికారత సాధించే విధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పీఏసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వరప్రసాద్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ




**విజయనగరం, 27ఎల్లోసింగం ప్రతినిధి**

జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి యొక్క ఉత్తర్వులు మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ కృష్ణ ప్రసాద్ గారు బొబ్బిలి సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసినారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు వీరికి పలు చట్టాలపై అవగాహన కల్పించినారు.ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ను గూర్చి తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల విపక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపర్డెంట్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేసిరి.జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ముద్దాయిలకు సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.రిమాండ్ లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండకూడదని అట్టివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని మరియు స్టోర్ రూమ్ ను పరిశీలించి నిత్యవసర వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు

# శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులకు గోల్డ్ మెడల్స్





**తిరుపతి జూలై 27/ఎల్లో సింగం**

శివ జ్యోతి నగర్ లోని శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన క్రీడాకారులను తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం అభినందించినారు మరియు విజయలక్ష్మి మరియు సాంబోలా హరి బ్యాడ్మింటన్ క్రీడాకారులను అభినందించినారు శివ జ్యోతి నగర్ లోని శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీలో బ్యాడ్మింటన్ కోచ్ కృష్ణయ్య పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు జిల్లా స్థాయి పోటీలలో అండర్ 17 బాలికల డబుల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినారు యోషిత మరియు సాన్వి అండర్ 15 బాలుర విభాగంలో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్న రోహిత్ బాబు విజయం సాధించిన క్రీడాకారులను బీసీ సెల్ రాష్ట్ర నేత చేతుల మీదుగా బహుమతులు మరియు మెమొంటోలను అందజేసినారు ఈ కార్యక్రమంలో తులసి మహి ఓంకార్ తేజ లిఖిత్ క్రీడాకారులు కూడా పాల్గొన్నారు

# మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలు



**గుంటూరు, జూలై 27/ఎల్లో సింగం**

ఆగస్టు 18న ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలు జరగనున్నట్లు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ మరియు ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ ఎన్నికల నిర్వహణకు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ దేవరకొండ శ్రీనివాసరావును ఎన్నికల అధికారిగా బాధ్యతలు అప్పగించుట జరిగింది.ఎన్నికల నిర్వహణకు ఈ నెల జూలై 29న ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేయుట జరుగుతుందని, జులై 30 నుండి ఆగస్టు 1 వరకు ఎన్టీఆర్ స్టేడియం నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఆగస్టు 2న ఉదయం 9 గంటలకు ఎన్నికలలో నిలబడిన అభ్యర్థుల జాబితా ఎన్టీఆర్ స్టేడియం లో ప్రదర్శించబడుతుందన్నారు. ఆగస్టు 4వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని, స్క్రూటినీ పూర్తయిన అనంతరం వ్యాలిడ్ అయిన నామినేషన్లను ఎన్టీఆర్ స్టేడియం నందు పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 5న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం, ఫైనల్ నామినేషన్ల పబ్లికేషన్ జరుగుతుందన్నారు. అనంతరం ఆగస్టు 18న ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణము నందు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి, 2 గంటల తర్వాత కౌంటింగ్ నిర్వహించి, ఫలితాలను వెల్లడించుట జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ నందు 2,126 మంది సభ్యులు ఉన్నారని, పాలకవర్గ ఎన్నికలలో పోటీ చేయదలచిన అభ్యర్థులు ఎన్టీఆర్ స్టేడియంలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరు ఈ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యవర్గ సభ్యుల ఎన్నికలను పారదర్శకంగా బ్యాలెట్ పేపర్ ఉపయోగించి సీక్రెట్ ఓటింగ్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఆండ్ర రిజర్వాయర్ నుంచి నీరు విడుదలచేసిన మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి





**విజయనగరం, జూలై 27:ఎల్లోసింగం ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాలు శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం మెంటాడ మండలం, ఆండ్ర గ్రామంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణితో కలిసి ఆండ్ర రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయం అభివృద్ధికి, సాగునీటికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఆండ్ర గ్రామంలో నిర్మించిన జలాశయం సాగునీటితోపాటు, గొట్లం, గొర్ల, విజయనగరం మంచినీటి ప్రాజెక్టులకు త్రాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ రిపేర్లు, అభివృద్ధి పనులకు రెండున్నర కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆండ్ర జలాశయం పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మొదటిసారిగా పెన్షన్లు ప్రవేశపెట్టి అమలు చేశారని, ప్రస్తుత ప్రభుత్వం నాలుగు వేల రూపాయలకు పెన్షన్లు పెంచి అందిస్తుందని తెలిపారు. అనేక వర్గాల వారికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రైతుల భద్రత కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి ఎకరానికీ నీరు చేరేలా అధికార యంత్రాంగం సమర్థంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తల్లికి వందనం అందించామని, మెగాడిఎస్సి, ఒకటవ తేదీన పెన్షన్లు మంజూరు అమలు తల్లికి వందనం అందించామని, మెగాడిఎస్సి, ఒకటవ తేదీన పెన్షన్లు మంజూరు అమలు చేస్తున్నామని, ఆగస్టు 15 తేది నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, త్వరలోనే అన్నదాత సుఖీభవ అందిస్తామని మంత్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా గోవా గవర్నర్ గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన పూసపాటి అశోక్ గజపతిరాజు గారికి మంత్రులు సభాముఖంగా అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ కలిగి, ప్రజా సేవకే అంకితమై, రాజకీయాల్లో ఆదర్శ ప్రాయుడైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ జలశయం ద్వారా మొత్తం 9,426 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేయబడుతోంది. ఆయకట్టు వివరాలు ఇలా ఉన్నాయి: మెంటాడ మండలం - 3,969 ఎకరాలు,గజపతినగరం మండలం - 3,340 ఎకరాలు, బొబ్బిలి మండలం2,117 ఎకరాలుప్రస్తుతం ఆండ్ర జలశయ పూన్ ట్యాంక్ మట్టం ం140.90 మీటర్లు, నీటి నిల్వ 0.365 టీఎంసీలుగా ఉంది, 2025%-%26 సంవత్సరానికి నిర్వహణ (%ూడవీ%) పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 12.31 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. ఇందులో నిధులు5.80లక్షలు,ప్రణాళిక నిధులు - 6.51 లక్షలు

## రాయుడి రవికుమార్ కుమార్తె నిశ్చయ తాంబూలాల వేడుక లో ప్రభుత్వ విప్



**నందిగామ : ఎల్లో సింగం**

నందిగామ పట్టణం రైతుపేట శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు రాయుడి రవికుమార్ కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమమునకు కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెంట్యాల పవన్ కుమార్తెను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్



**నందిగామ :**

నందిగామ పట్టణంలొ ఆర్ఎస్ గార్డెన్స్ నందు పెంట్యాల పవన్ కుమార్తె ఓణీల వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి చందన శ్రీ ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తాం ఇన్చార్జి కలెక్టర్ సేతు మాధవన్



**విజయనగరం,జూల్కె 27:-ఎల్లోసింగం ప్రతినిధి**

ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ సేతు మాధవన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక %-%మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు %ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఇంచార్జ్ కలెక్టర్ సేతు మాధవన్ కోరారు.

## జిందాల్ భూ నిర్వాసితుల పరిష్కారం కొరకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వీర్యం చేసిన ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది.





**శృంగవరపుకోట ఎల్లోసింగం ప్రతినిధి**

ఎంపీడీవో అనుమతి లేకుండా ఇతరులను అనధికార కార్యక్రమాలు చేపట్టరాదని ఎంపీడీవో సదరసభ్యులకు తెలిపారు తక్షణమే కార్యాలయం ఖాళీ చేసి బయటకు వెళ్లాలని కోరారు.శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జిందాల్ లో భూముల కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని మరియు భూ సేకరణలో జరిగిన భూముల కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని మరియు భూ సేకరణలో జరిగిన అవకతవలపై ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీలు మరియు సామాజిక కార్యకర్తలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసారు.వివిధ అంశాలపై చర్చ గోస్టి నిర్వహించిన సభ్యులు జిందాల్ సమస్యలపై ఎర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని భగ్నం చేసిన అధికారులు.ప్రభుత్వ కార్యాలయాలలో ప్రైవేట్ కార్యక్రమాలు చేయకూడదని ఎంపీడీవో ఆదేశాలు ఇచ్చారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సమావేశానికి హాజరైన సభ్యులు బైఠాయించి నిరసన తెలిపారు.జిందాల్లో భూముల కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని మరియు భూ సేకరణలో జరిగిన అవకతవలపై చర్చించుకుంటే అటు రైతులను ఇటు సభ్యులను భయ పెట్టి మా శాంతి యుత ఉద్యమాన్ని నిరుగార్చే విదంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీన్ని తీవ్రంగా కండిస్తున్నామని పలువురు సభ్యులు తెలిపారు.

# 9 మండలాల్లో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ సుడిగాలి పర్యటన

**-మంత్రి, ఎమ్మెల్యేలు తెలుగు తమ్ముళ్లతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**-ప్రసాదరావుకు బ్రహ్మరథం పట్టిన టీడీపీ శ్రేణులు, పల్లె ప్రాంతాల ప్రజలు**

చిత్తూరు (తిరుపతి రూరల్) జూలై 27/ఎల్లో సింగం

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు పరిధిలోని తొమ్మిది మండలాల్లో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు 27 వ తేదీ ఉదయం హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి బయలు దేరి 08-00 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ముందుగా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్ రాజన్ తో కలిసి, చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురంలోని టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమ నాయుడు నివాసానికి చేరుకున్నారు. అక్కడికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, సి.ఆర్.రాజన్ కు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సాదర స్వాగతం పలికారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడు నివాసంలో కాసేపు సమావేశమైన ఎంపీ ఎమ్మెల్యేలు నగరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనలో తొలి అడుగు వంటి పలు తాజా అంశాల పై చర్చించుకున్నారు. ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు పరచిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, నగరి నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిద్దామని నిర్ణయించుకున్నారు.

**టీటీడీ సీనియర్ నేత స్వర్గీయ రమేష్ చంద్ర ప్రసాద్ కు ఘన నివాళులర్పించిన ఎంపీ, ఎమ్మెల్యేలు**

తిరుపతి నుంచి నగరి నియోజకవర్గం,నింద్ర మండలం, ఉరూరు పేట గ్రామానికి చేరుకున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కు నింద్ర మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా, గజ మాలలు, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. టీటీడీ సీనియర్ నేత స్వర్గీయ రమేష్ చంద్ర ప్రసాద్ సంతాప సభ నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పుష్పాలు సమర్పించి అంజలి ఘటించారు. అలాగే రమేష్ చంద్ర ప్రసాద్ కు ఘన నివాళులర్పించి ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. టిడిపి శ్రేణులు కూడా చంద్ర ప్రసాద్ బాటలో నడిచి నింద్ర మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

**ఊరూరు పేటలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ ఎమ్మెల్యేలు**

నింద్ర మండలం

నగరి నియోజకవర్గం, నింద్ర మండలం ఊరూరు పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌమ స్వర్గీయ ఎన్ టి రామారావు కాంస్య విగ్రహాన్ని , జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యుగపురుషుడు నట సార్వభౌమ,నందమూరి తారక రామారావు అని కీర్తించారు. ఆ మహానుభావుని స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితమై ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని వారు నినదించారు.

**సుడిగాలిలా పర్యటించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

నింద్ర మండలం నుంచి ప్రారంభమైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సుడిగాలి పర్యటన నగరి పుత్తూరు, కార్వేటి నగరం జీడి నెల్లూరు, ఎస్.ఆర్ పురం పెనుమూరు, పాకాల మండలాలలో కొనసాగింది. ఈ క్రమంలో యస్.ఆర్.పురం మండలం, పిల్లి గుండ్ల గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. అక్కడ కాసేపు పార్టీ శ్రేణులతో సమావేశమై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు.



**ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

పాకాల మండలం, పులివర్తి వారి పల్లి

ఇటీవల చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నానికి మాతృ వియోగం కలిగిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాకాల మండలం, పులివర్తి వారి పల్లిలోని నాని నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పి.పార్టీ అధినాయకత్వంతో పాటు తామంతా అండగా ఉంటామని నానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు భరోసానిచ్చారు. అనంతరం నాని మాతృమూర్తి పులివర్తి లక్ష్మి భారతి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి అంజలి ఘటించారు. అలాగే ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.2025 జూన్ నెల 26 తేది చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ గంధం నేని రమేష్ చంద్ర ప్రసాద్ ప్రధమ వర్ధంతి సందర్భంగా ఈరోజు నింద్ర మండలంలోని ఉరూరు పేట గ్రామం నందు ఆయనకు సంతాపం తెలియజేసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన పార్టీకి చేసిన సేవలను స్మరించుకొని వారి సొంత గ్రామంలో తండ్రి కోరిక మేరకు ఆయన కుమారుడు ఆయన పార్టీకి చేసిన సేవలను స్మరించుకొని వారి సొంత గ్రామంలో తండ్రి కోరిక మేరకు ఆయన కుమారుడు ఉరూరు పేట గ్రామం నందు ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా ఈరోజు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు, నగరి నియోజవర్గం ఎమ్మెల్యే భాను ప్రకాష్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్ వీరందరి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెంట మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ,తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర చాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ , చిత్తూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నింద్ర మండలం టిడిపి నేత గంధమనేని రాజేష్ , తెలుగు దేశం పార్టీ నాయకులు రాజశేఖర్ నాయుడు, జయచంద్ర నాయుడు గంధమనేని జయశంకర్ నాయుడు, సునీల్, శ్రీధర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## డ్రోన్స్ వినియోగించి 11మందిపై ఓపెన్ డ్రింకింగు కేసులు నమోదు

### - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్





విజయనగరం, ఎల్లోసింగం ప్రతినిధి

విజయనగరం జిల్లా పెదమానాపురం పోలీసు స్టేషను పరిధిలోని సంత శివార్లలో ఓపెన్ డ్రింకింగు చేస్తున్న వారిపై జూలై 26న పోలీసులు డ్రోన్స్ సహాయంతో రైడ్స్ నిర్వహించి, ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న 11మందిపైపెద మానాపురం పోలీసులు కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ఆకస్మికంగా దాడులు నిర్వహించేందుకు డ్రోన్నును విస్తృతంగా వినియోగిస్తున్నా మన్నారు. ఇందులో భాగంగా జూలై 26న సాయంత్రం పెద మానాపురం పోలీసు స్టేషను పరిధిలోని సంత శివార్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై డ్రోన్స్‌తో నిఘా ఏర్పాటు చేసామన్నారు. డ్రోన్స్ ప్రయోగించి, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న 11మంది వ్యక్తులను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొన్నామన్నారు. వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులను పెద మానాపురంఎస్ఐ ఆర్.జయంతి నమోదు చేసారని జిల్లా కలెక్టర్ ఎస్పీ తెలిపారు. నేర నియంత్రణలోను, శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, ట్రాఫిక్ నియంత్రణకు, జాతరల్లోను డ్రోన్నును విస్తృతంగా వినియోగించాలని,శివారు ప్రాంతాలపై డ్రోన్స్ ను వినియోగించి, నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఈ దాడుల్లో పెద మానాపురం ఎస్ఐ ఆర్.జయంతి, డ్రోన్ పైలట్ వెంకటేష్, స్టేషను సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లని రవి కుమార్తె నిశ్చయ తాంబూలాల వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు



చందర్లపాడు ఎల్లో సింగం

మండలం ముప్పాళ్ళ గ్రామం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు గ్రామ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ నల్లని రవి కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమమునకు కూటమినేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐనంపూడి కేశవ నారాయణ కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



నందిగామ : ఎల్లో సింగం

నందిగామ పట్టణం సీఎం రోడ్డు నందు ఆదివారం నాడు ఇటీవల మృతి చెందిన ఐనంపూడి కేశవ నారాయణ మృతికి సంతాపం తెలియజేస్తూ, మున్సిపల్ చైర్స్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీ భారతి నివాళులు అర్పించిన చిత్తూరు ఎంపీ



పాకాల జూలై 27/ఎల్లో సింగం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని మాతృ మూర్తి, దివం గత శ్రీమతి పులివర్తి లక్ష్మీ భారతి ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు నివాళు లర్పించారు. పాకాల మండలం, అదేన పల్లి పంచాయతీ పులివర్తివారిపల్లి గ్రామానికి చేరుకున్న ఆయన పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం పులివర్తి నాని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం

**-రైతులకు సుమారు 25 లక్షల రూపాయలు నష్ట పరిహారాన్ని పంపిణీ చేసిన చంద్రగి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**-నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది ఎమ్మెల్యే**

**-రైతులకు త్వరితగతిన నష్టపరిహారం అందించిన ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన రైతులు**





చంద్రగిరి జూలై 27/ఎల్లో సింగం

చంద్రగిరి, పాకాల మండలాలోని భీమవరం, శేషాపురం, యల్లంపల్లి, చిన్నరామపురం, బి.కొంగరవారిపల్లి, కూచివారిపల్లి,కొండ్రెడ్డికండ్రిగ,పాకాల, పాలగుట్టవారిపల్లి, పదిట్లబైలు గ్రామాలలో ఏనుగుల దాడిలో ఎక్కువగా పంట దెబ్బతింది. గత అసెంబ్లీ సమావేశాలలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టుగల్లు, యర్రా వారిపాలెం మండలాలలో ఏనుగుల వలన పంటనష్ట తీవ్రంగా ఉంది అని డిప్యూటీ సీఎం దృష్టికి ఎమ్మెల్యే గారు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఏనుగుల దాడిలో పంట నష్ట పోయిన రైతుల వివరాలు సేకరించి సంబంధిత అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నష్ట పరిహారం త్వరితగతిన చెల్లించే విధంగా చర్యలు చేపట్టిన, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో రైతులను సర్వ నాశనం చేసిందని ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోలేదని కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటుందని తెలిపారు. అందులో భాగంగా చంద్రగిరి,పాకాల మండలాల పరిధిలోని పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 25 లక్షలు నష్ట పరిహారం మంజూరు చేసిందన్నారు. మంజూరు అయిన చెక్కులను సంబంధిత రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కష్టకాలంలో రైతులను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, మండలస్థాయి నాయకులు, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వదంతులను నమ్మొద్దు కోటప్రోలు కృష్ణ

ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

కైకలూరు నియోజకవర్గం లో కామినేని ఆధ్వర్యంలో మరింత పటిష్టమవుతున్న భారతీయ జనతా పార్టీ ముదినేపల్లి ఆటోనగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కైకలూరు నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండల అధ్యక్షులు పత్రిక సమావేశంలొ పాల్గొని, ఈరోజు ఒక పత్రికలో వచ్చినటువంటి “నియోజకవర్గంలో కదులుతున్న బిజెపి పునాదులు” అనే శీర్షికతో మూకుమ్మడు రాజీనామా దిశగా కార్యకర్తల అడుగులు అని ఒక వార్తని ప్రచురించడం జరిగింది. ఆ పత్రిక ప్రచరించిన వార్తని ఖండిస్తూ నియోజవర్గంలో ఉన్నటువంటి నాలుగు మండలాల అధ్యక్షులు పాల్గొని భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, పత్రికా సమావేశం ఏర్పాటు చేసారు, ముదినేపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు సత్య వోలు నాగలక్ష్మి మాట్లాడుతూ నేను ఒక బీ.సీ. రజక మహిళని నా యొక్క పనితీరుని కొలమానంగా తీసుకుని గతంలో నేను చేసినటువంటి భారతీయ జనతా పార్టీలో బాధ్యతల్ని గుర్తించి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ మరొకసారి మండల అధ్యక్షురాలుగా ఎంపిక చేయడం జరిగిందని పార్టీలో ఎటువంటి విభేదాలు లేవని మండలంలో అందరూ కలిసికట్టుగా డాక్టర్ కామినేని శ్రీనివాస్ అడుగుజాడల్లో నడుస్తున్నారని మండలంలో సుమారుగా 20వేల పైచిలుకు సభ్యత్వాలు పూర్తి చేయడం జరిగిందని ఈ పత్రికలో ప్రచురించినటువంటి శీర్షిక పూర్తిగా అవాస్తవమన్నారుకైకలూరు మండల అధ్యక్షులు బోడావుల జగదీష్ మాట్లాడుతూ తాను ఒక బీ.సీ. యాదవ కులానికి చెందినటువంటి యువ నాయకుడనని గత 10 సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్నటువంటి తనని గుర్తించి డాక్టర్ కామినేని శ్రీనివాస్ మండల అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగిందని పార్టీలో ఎటువంటి విభేదాలు లేకుండా సీనియర్,లు జూనియర్లు అందరిని కలుపుకుని ముందుకు వెళ్తున్నారన్నారుకలిదిండి మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తాను ఒక వెలమ కులానికి చెందినటువంటి కార్యకర్తని అని గత 10 సంవత్సరాలుగా పార్టీలో పడుతున్నటువంటి కష్టాన్ని గుర్తించి శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ మండల అధ్యక్షుడిగా తనకి తొలిసారిగా అవకాశం కల్పించారని, కలిదిండి మండలంలో సీనియర్ నాయకులు అయిన మాజీ వైస్ ఎం.పీ.పీ చిట్టూరి రవీంద్ర ని జిల్లా పార్టీ గుర్తించి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఇచ్చారన్నారుమండవల్లి మండల ఇన్చార్జి సమయం ఏసు బాబు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మండల అధ్యక్షుడిగా పని చేసినటువంటి తనని గత ఎన్నికల్లో కమలం గుర్తుపై పోటీ చేసినటువంటి కామినేని శ్రీనివాస్ గెలుపులో తన వంతు కృషి చేసిన తన కష్టాన్ని చూసి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏసుబాబుకి అవకాశం కల్పించారన్నారుజిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 60 వేల పైచిలుకు సభ్యత్వాలు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సహకారంతో పూర్తి చేయడం జరిగిందని పార్టీ పటిష్టతకు కామినేని శ్రీనివాస్ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని, నీటి సంఘాలు ,అలాగే దేవస్థాన కమిటీలు మరియు సహకార సంఘాలు అలాగే రాబోయే కాలంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నామినేటెడ్ పదవుల్లో భారతీయ జనతా పార్టీకి సముచిత స్థానం కల్పిస్తారని దానికి అనుగుణంగా ఎన్డీఏ నాయకులతో కూర్చుని మాట్లాడుతూ అందరిని ఒక్కతాటి పై ఏం.ఎల్.ఏ. నడిపిస్తున్నాని, భారతీయ జనతా పార్టీ నాయకులు కూడా స్థానం కల్పించి వాళ్ళ పేర్లు పరిశీలనలు చేసి ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ కూడా కలిసికట్టుగా ఉన్నారు ఎటువంటి విభేదాలు లేవు. డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆశీస్సులతో సహాయ సహకారాలతో భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ కూడా రానున్న రోజుల్లో సముచిత స్థానంలో, ఉన్నత స్థాయిలో నిలబడతారు అనడానికి ఎటువంటి సందేహం లేదని కోటప్రోలు కృష్ణ తెలిపారు.రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిటూరు రవీంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో కొంతమంది వ్యక్తిగతంగా లబ్ధి చేకూరటం లేదని దురుద్దేశంతో పార్టీని నిర్వీర్యం చేయటానికి కొంతమంది తప్పుడు ప్రకటనలు పత్రికలో ఇవ్వడం జరుగుతుందని అలాంటి వారి ఆటలు కవ్వింపు చర్యలు ఇకపై చెల్లవని, గత వై.ఎస్.అర్. ప్రభుత్వం సభ్యులకి లొంగి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయినటువంటి శ్రీనివాస్ కి పనిచేయునటువంటి వ్యక్తులు కొంతమంది పార్టీలోకి వచ్చి ఇప్పుడు బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని అలాంటివారి ఆటలు కొనసాగవని హెచ్చరిస్తూ ఇలాంటి పత్రిక ప్రకటనలు మానుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ చిట్టూరి రవీంద్ర, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు మొవ్వ ఫణి కుమార్,మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర నాగరాజు,మండల ఉపాధ్యక్షులు నచ్చిరెడ్డి వెంకటేశ్వరరావు, మండల ఓబీసీ అధ్యక్షులు మీసాల సత్యనారాయణ, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు వత్తుమిల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

గుంటూరు, ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సమ్మర్ పేట చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రధాన రోడ్ల వెంబడి, మేజర్ డ్రైన్లపైన ఆక్రమణలు ఉండడానికి వీలులేదని ఇంజినీరింగ్ అధికారులను, పట్టణ ప్రణాళికాధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. ఆదివారం వారం శిల్పారామం చెరువు, జెకేసి కాలేజీ రోడ్, పట్టాభిపురం రోడ్ తదితర ప్రాంతాలను పరిశీలించి, అభివృద్ధి పనులు, రోడ్ ఆక్రమణలు తొలగింపు, పారిశుధ్య పనులపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమ్మర్ పేట చెరువు శిల్పారామంకు అనుసంధానంగా ఉంటుందని, చెరువులో ప్రస్తుతం బండ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమగ్ర అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిఈఈని ఆదేశించారు. అలాగే నగరంలో విచ్చలవిడిగా రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలు చేసి ట్రాఫిక్, మురుగుపారుదలకు ఆటంకంగా మారాయన్నారు. రోడ్ ఆక్రమణలను ఉపేక్షించ బోమన్నారు. ప్రస్తుతం వర్షాలకు ఆక్రమణల వలన డ్రైన్లు పొంది ఇళ్లలోకి మురుగు వస్తుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థలు కూడా ఆక్రమణల తొలగింపుకు సహకరించాలని కోరారు. అనంతరం పలు ప్రాంతాల్లో చికెన్, మటన్ షాప్స్ ని తనిఖీ చేసి ప్లాస్టిక్ సంచుల వినియోగం నిషేధంలో భాగంగా ప్రజలు స్టీల్ బాక్స్ తెచ్చుకుంటే వారికి రాయితీ ఇవ్వాలని, ప్రతి స్టాల్ ల్లో కనిపించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ శ్రీనివాస్, ఎస్ఎస్ ఐజాక్, కార్పొరేటర్ స్మిత పద్మజ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# డోన్ లో ఐటిఐ కళాశాల హాస్టల్ భవనాన్ని ఓపెన్ చేయాలి

**- గత ప్రభుత్వంలో 11 కోట్లు ఖర్చుపెట్టి ఐటిఐ కళాశాలలో హాస్టల్ బిల్డింగ్ నిర్మించారు, కానీ హాస్టల్ ని ఇంతవరకు కూడా ప్రారంభిచకపోవడం చాలా బాధాకరం**

**- డోన్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించి, సొంత భవనాన్ని నిర్మించాలి**

**-డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారు చొరవ తీసుకోవాలి**

**-ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం శివన్న**



ఉమ్మడి కర్నూలు జిల్లాడోన్ జులై 27 (ఎల్లో సింగం)
డోన్ లో ఐటిఐ కళాశాల హాస్టల్ భవనాన్ని ఓపెన్ చేయాలని స్థానిక ఎమ్ ఇ ఓ కార్యాలయ ఆవరణములో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం శివన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 11 కోట్లు ఖర్చుపెట్టి ఐటిఐ కళాశాలలో హాస్టల్ బిల్డింగ్ నిర్మించారు, కానీ హాస్టల్ ని ఇంతవరకు కూడా ప్రారంభిచక పోవడం చాలా బాధాకరమైన విషయమని, వారు ఆవేదన వ్యక్తం చేశారు.డోన్ ఐటిఐ కళాశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు వారి యొక్క ట్రేడ్లను డీజిల్ ఎలక్ట్రిషన్ మిషినిస్ట్ ఫిట్టర్ టర్నర్ మోటార్ మెకానిక్ వెల్డర్ సివిల్ వైర్ మాన్ మొదలగు కోర్సులు తీసుకొని చదువుకుంటూ శిక్షణ పొందుతున్నారు మరియు స్టాప్ అందరు కూడా ఫుల్ గా ఉన్నారు, అందువలన విద్యార్థులు ట్రేడులకు సంబంధించి ఉదయము ఆరు గంటల నుండి సాయంత్రం దాకా కోర్సులను బట్టి టైం పీరియడ్ నిర్వహిస్తున్నారు, అందువలన వివిధ గ్రామీణ ప్రాంతాల నుండిరావడానికి బస్ సౌకర్యం, ఆటోలు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..అదేవిధంగా డోన్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలను ఒక స్టేడియంలో అరకొర వసతులు మధ్యలో నిర్వహిస్తున్నారు విద్యార్థులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కావున మన డోన్ ఎమ్మెల్యే గారు శ్రీ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారు స్పందించి ఐటిఐ కళాశాల కి హాస్టల్ మరియు అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించడానికి కృషి చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ నాయకులు వినోదు. రాజు. మనోజు. మధు తదితరులు పాల్గొన్నారు

---

# కూటమి ప్రభుత్వం చేసే మంచి ప్రజలకు తెలియాలి

**-పథకాల అమలుకు కార్యకర్తలే వారధి కావాలి**

**-సీఎం చంద్రబాబు పెట్టిన పీ4 లో అందరూ భాగస్వాములు కావాలి**

**-ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో 20 ఏళ్లు వెనకపడ్డాం**

**-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి, జులై 27 (ఎల్లో సింగం)
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసే మంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలియజేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని జె.పంగలూరు మండలం, చందలూరు గ్రామంలో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు %-% ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనలో సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. చందలూరు గ్రామంలో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ కళా వేదికను ప్రారంభించారు. పది మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ%ౌ% పేదల సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. కిలో రెండు రూపాయిల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు వంటి వాటిని దేశంలోని ఎన్నో రాష్ట్రాలు ఇప్పటికీ అమలు చేస్తున్నాయని కొనియాడారు. చందలూరు గ్రామంలో రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, చందలూరు %-% గంగవరం బీటీ రోడ్డుకు రూ. 2 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. అదే విధంగా పీటీఎం సమావేశం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేశామని పేర్కొన్నారు.కూటమి పాలన ఏర్పడిన 15 నెలల కాలంలో సంక్షేమ పథకాలు అర్హులకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసు కోవడమే సుపరిపాలన తొలి అడుగు ముఖ్య ఉద్దేశమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. పెన్షన్, తల్లికి వందనం, దీపం గ్యాస్ పథకం వంటివి అర్హులందరికీ అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది చూడాలన్నారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా గ్రామ పెద్దలతో పాటు కూటమి నేతలు కూడా బాధ్యత తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రధాని మోదీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. టీడీపీ కార్యకర్తలందరూ వారధిలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పథకాలు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రి లోకేష్ విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. కుటుంబంలోని చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ తల్లికి వందనం ద్వారా రూ.13000 వేలు జమ చేశారని తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా బ్యాగులు, పుస్తకాలపై ఎటువంటి బొమ్మలు లేకుండా నాణ్యమైన వస్తువులు విద్యార్థులకు అందించామని మంత్రి స్పష్టం చేశారు.సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నవారు, అవకాశం ఉన్న వారందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పీ4 పథకంలో భాగస్వాములు కావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. అద్దంకి నియోజకవర్గంలో తన స్నేహితులు, దాతలు, సీఎస్ఆర్ నిధుల సహాయంతో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. అన్నీ ప్రభుత్వాలే చేయలేవన్న మంత్రి., పీ4 పథకం ద్వారా పేదలు, అట్టడుగు వర్గాల వారికి సహాయం చేయాలని కోరారు. టీడీపీ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. 2014 నుంచి 19 వరకు చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక వెనకబడిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలకే రోడ్లపైకి వచ్చిన వైసీపీ మూకలు నానా యాగీ చేస్తున్నారని మండి పడ్డారు.అధికారం ఉంది కదా అని అన్నీ వదిలేస్తే ప్రమాదంలో పడతామని ఆయన హెచ్చరించారు. అందుకే ప్రభుత్వం చేసే అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వైసీపీ అసత్య, విష ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ తో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

---

# అబ్దుల్ కలాం నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత

గుంటూరు, జులై 27 (ఎల్లో సింగం)
భారత రత్న ఎ.పి.జె అబ్దుల్ కలాం నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. జూలై 27 అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా నగరంలోని 35వ డివిజన్ లోని జ్యూట్ మిల్లు మసీదు వద్ద గల ఆయన విగ్రహానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ, దివంగత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం గారు భారత రక్షణ, అంతరిక్ష పరిశోధన రంగాలకు ఆయన అందించిన సేవలకు గాను "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా ప్రసిద్ధి చెందారన్నారు. ఆయన ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి అకుంఠిత దీక్ష, కృషి, పట్టుదలతో దేశానికి అత్యున్నత సేవలు అందించారు. శాస్త్రవేత్తగా, దేశాధ్యక్షుడిగా ఆయన చేసిన సేవలు అందించారని, పోఖ్రాన్ అణు పరీక్షలు, క్షిపణి సాంకేతికతలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ, బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి కృషి చేయడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, స్థాని క తెలుగు దేశం పార్టీ నాయకులు హను మంతరావు, శ్రీకాం త్, విజయ కాంత్, నజీర్, లాల్ వజీర్, రుస్తుం, అన్వర్, మీరావలి, బుడే, డానియల్, సుజా త, సుబ్రహ్మణ్యం తదిత రులు పాల్గొన్నారు.



# ఉత్తరాంధ్ర ప్రజలు ఎప్పటికీ చంద్రబాబునాయుడు కి రుణపడి ఉంటారు

**-మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు గవర్నర్ గా ప్రమాణస్వీకారం చేయటం మనందరికీ గర్వకారణం.**

**-కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే ఈ రాష్ట్ర ప్రజలను జగన్ అండ్ ముఠా తరిమేసేది**

**- రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర ను దేశం తలెత్తి చూసేలా కూటమి ప్రభుత్వం చేయబోతోంది**

**-పరిశ్రమల రాకతో ఈ ప్రాంతం రూపురేఖలు మారబోతున్నాయి.**

**-ఏపీ టూరిజం బోర్డ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి ఇందుకూరి సుధారాణి.**



శృంగవరపుకోట ఎల్లోసింగం ప్రతినిధి

ఉత్తరాంధ్ర ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎప్పటికీ రుణపడి ఉంటారని,ఉత్తరాంధ్ర అభివృద్ధి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేయడంతో పాటు ఇక్కడ నాయకులకు అత్యుత్తమ పదవులు వచ్చేలా ప్రోత్సహించడం,ఈ ప్రాంతానికి దేశంలోనే అరుదైన గుర్తింపు వచ్చే లా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఏపీ టూరిజం డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ శ్రీమతి ఇందుకూరి సుధారాణి . ఆదివారం ఎస్.కోట పట్టణంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ నాయకులు ప్రోత్సహించడంలో తెలుగు దేశం పార్టీ ముందు ఉంటుందన్న విషయాన్ని గుర్తు చేసారు అలాగే రాష్ట్రము లో వెనకబడి ఉన్న ఉత్తరాంధ్ర నుంచి మాజీ కేంద్రమంత్రి మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు ని గోవా గవర్నర్ గా నియమించటం లో ముఖ్యమంత్రి ముఖ్య పాత్ర ఉందని అదే విధంగా కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా కింజారపు రామ్మోహన్ నాయుడు ని నియమించడం వీటితో పాటు ఒక సామాన్య కార్యకర్త కుటుంబానికి చెందిన శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు ని ను ఎంపీ టికెట్ ఇచ్చి ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపించడం వంటివి చంద్రబాబు నాయుడు కి ఉత్తరాంధ్ర పై చూపుతున్న ప్రేమకు నిదర్శనంగా చెప్పవచ్చునన్నారు. దీంతోపాటు వెనకబడిన ఉత్తరాంధ్రలో పరిశ్రమలు స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నారు అని వీరి కృషి కి కారణంగా ప్రపంచ ప్రఖ్యాతి కంపెనీలు టిసిఎస్ ,కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయని పేర్కొన్నారు వీటితోపాటు భోగాపురం ఎయిర్పోర్ట్ మన రాష్ట్రానికే ఒక మణి హారంగా మారుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజును గత ప్రభుత్వం ఎంతగానో అవమానించిందని ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపన ఆలయాలకు వేల ఎకరాలను అందజేసిన ఆ కుటుంబాన్ని మానసికంగా శోభకు గురిచేసిందని పేర్కొన్నారు. తప్పుడు కేసులు పెట్టించి వేధించడంతోపాటు అనరాని మాటలు అంటూ అవమానించారని వాపోయారు. అటు వంటి అశోక్ గజపతికి గవర్నర్ గా కేటాయించి అటు ప్రధాని మోదీ ఇటు చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత వాసులకు గొప్ప బహుమతిని అందించడం తోపాటు ఆయన విలువను ఈ దేశానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. నిజాయితీకి నిలువుటద్దం లాంటి అశోక్ గజపతి కి ఈ పదవి ఎంతో వన్నె తెచ్చిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగం నిర్మూలనకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఇందులో భాగంగా విశాఖలో ఐటీ సెజ్ ,ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ,భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అవ్వకుండా కృషి చేసిన విధానం ,విశాఖ కు కొత్త రైల్వే జోన్ ఇలా ఒక్క ఏడాదిలో ఇన్ని గొప్ప అబివృద్ధి సాధించడం చిన్న విషయం కాదన్నారు.. ఉత్తరాంధ్రలో పరిశ్రమలు భారీ స్థాపన కోసం ఉత్తరాంధ్ర సుజుల ఉత్తరాంధ్రలో పరిశ్రమలు భారీ స్థాపన కోసం ఉత్తరాంధ్ర సుజుల స్రవంతికి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయడం చాలా సంతోషం కలిగిస్తుంది అన్నారు. ముఖ్యంగా వెనకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి చూపిస్తున్న ప్రేమ ఆదర అభిమానులకు ప్రజలంతా ఎంతో మెచ్చుకోవడంతోపాటు ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో దాచుకో దోచుకో అన్న రీతిలో సాగింది తప్ప ఈ ప్రాంత నాయకులకు కనీస గౌరవం ఇవ్వలేదని ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏమాత్రం చిత్తశుద్ధి చూపించలేదని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఈ ఎన్నికల్లో అధికారంలోకి రాకపోయుంటే ఈపాటికి ఈ రాష్ట్ర ప్రజలను ఎప్పుడో తరిమేసి ఉండే వారిని ఇదంతా ముందుచూపుతో గ్రహించిన ఆంధ్ర ప్రజలు సదరు ప్రతిపక్ష పార్టీకి 11 సీట్లు ఇచ్చి తమ తీర్పును ఏకపక్షంగా కూటమికి కేటాయించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ఎప్పటికీ మర్చిపోదని సూపర్ సిక్స్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ఎప్పటికీ మర్చిపోదని సూపర్ సిక్స్ హామీలు ప్రతి ఒక్కటి కచ్చితంగా అమలు జరుగుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోష్ కుమారి మరియు తెలుగుదేశం పార్టీ ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

## వికాసిత్ భారతదేశపు అమృతకాలం సేవ డోర్ టు డోర్ కార్యక్రమం



రంపచోడవరం జూలై 26(ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం నేలకోట గ్రామంలో. వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సూపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక రకములైన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించడం జరిగింది.

**అలాగే ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం**

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం హర్ ఘర్ జల యోజన పథకం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ప్రధానమంత్రి కిషన్ సమ్మన్ నిధి పథకం ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్ర ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం వివిధ సంక్షేమ పథకాలు గురించి బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయినాల శ్రీనివాసరావు, బిజెపి నాయకులు, చెదల నాగిరెడ్డి, కార్యకర్తలు, వలల లక్ష్మణ్ రెడ్డి, చెదల ముత్యాల రెడ్డి, వలల నర్సారెడ్డి, చెదల అచ్చిరెడ్డి, వల్ల వెంకటరెడ్డి, చెదల వెంకటరెడ్డి, గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం



బొబ్బిలి ఎల్లో సింగం ప్రతినిధి

దేశ ప్రజల యువత విద్యార్థుల స్ఫూర్తి ప్రదాత మాజీ రాష్ట్ర పతి భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ ఏ పి జె అబ్దు ల్ కలాం అని కారు ణ్య ఫౌండేషన్ చైర్మ న్ జె సి రాజు అన్నా రు. అబ్దుల్ కలాం వర్ధంతి నేపథ్యంలో ఆదివారం కారుణ్య సంస్థ కార్యాలయం లో కార్యక్రమాన్ని నిర్వహించారు.మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా దేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక అభివృద్ధి కి బాటలు వేసిన నిత్యా కృషివలుడు అబ్దుల్ కలాం అన్నా రు. విద్యార్థులే దేశ సంపదని,విద్యార్థుల కలలు నిజం అవ్వటానికి కష్టపడి శాస్త్రీయ దృక్పదం తో ఆలోచించటమే ఏకైక మార్గమని అ న్నారు.వారి ఆలోచ నలు,బోధనలు,శాస్త్ర పరిశోధనలు,దేశాని కి అందించిన సేవలు చిరస్మరనియమని అన్నారు.ఈ కార్యక్ర మంలో కారుణ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రోటరీ, కారుణ్య సభ్యులు శ్రీహరి,శివకాంత్, రామకృష్ణ,అర్ ఎన్ రాజు,లాయర్ జయ ప్రకాష్,నితీష్ తదిత రులు పాల్గొన్నారు..

## మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్న సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం



శాంతిపురం జూలై 27/(ఎల్లో సింగం)

కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం, కడపల్లి గ్రామపంచాయతీలో ఖాళీగానూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గడపగడపకి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం ద్వారా రావలసిన వస్తున్నాయా లేదా వివరిస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ తమ బంధుమిత్రుల్లో తాను ఒకరిలా కలిసిపోతూ కుప్పం నియోజకవర్గ పరిధిలో ఏ ఒక్క కార్యక్రమంలో నైనా దుర్గా పాల్గొని తనకంటూ ఓ గుర్తింపు తీసుకున్న మహిళ గతంలోనూ ఎన్నో అవమానాలు అరెస్టులు ఒడిదుడుకులు భరిస్తూ అన్నిటినీ మించి పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ నా కుటుంబానికి నేనే రక్షగా ఉండాలి అంటూ ముందుకు నడుస్తూ ఎన్నడూ నిరుస్తాహ పడకుండా ప్రతి కార్యక్రమంలోనూ తాను ఒక కుటుంబ సభ్యురాలుగా నిలిచారుతెలుగుదేశం కుటుంబ సభ్యులు కోయినట్ దొరస్వామి మాజీ బూత్ కన్వీనర్ బాలకృష్ణ సీనియర్ కార్యకర్త తిమ్మప్పన్న వార్డ్ నెంబర్ సుబ్రహ్మణ్యం వార్డ్ మెంబర్ కుప్పం కడ అడ్వైజర్ కమిటీ మెంబర్ సుగుణమ్మ

## గొర్రెల మందపై కుక్కల దాడి.



కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయి. గ్రామానికి చెందిన రైతు నిర్ధావెల్లి కృష్ణయ్య వ్యవసాయ పొలంలో గొర్రెలపై కుక్కలు దాడి చేయడంతో 25 గొర్రెలు మృతి చెందాయి. దాదాపు రెండు లక్షల పైగా నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.లిఫోన్ పే గూగుల్ పే నెంబరు 9705958767 ఆర్థిక సాయం చేయగలరని కోరుకుంటున్నాను

# అశోక్ గజపతిరాజు కు రాజ్యాధికారం

## విజయనగరం జిల్లాకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం

### ఉత్తరాంధ్ర ప్రజలపై చంద్రబాబు నాయుడుకు ఎంత అభిమానం ఉందో మరో మారు చాటి చెప్పారు ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి ఎల్లో సింగం ప్రతినిధి :-
యావత్ భారత దేశంలో పరిచయం లేని వ్యక్తి మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు విజయనగరం జిల్లా వాసులకు ఎంతో గర్వకారణం అని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు, ఆదివారం రాత్రి బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ 1983 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటివరకు విజయనగరం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంటే అశోక్ గజపతిరాజు అంటే తెలుగుదేశం పార్టీ అనే విధంగా ఉండటమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రమంత్రిగా కేంద్ర మంత్రిగా పదవులను చేసి తన రాజకీయ జీవిత కాలంలో ఎటువంటి మరక లేకుండా రాజకీయాలకు రోల్ మోడల్ గా నిలిచిన అశోక్ గజపతిరాజు లాంటి వ్యక్తి నేడు గోవా గవర్నర్ గా భాద్యతలు చేపట్ట దం హర్ష నీయమ న్నారు. విజయనగరం జిల్లా పేరు వినిపించడం గర్వకారణం అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలపై ఎంత అభిమానం ఉందో అశోక్ గజపతిరాజు కు గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరాపు రామ్మోహన్ నాయుడు కు కేంద్ర విమానాయ శాఖ మంత్రి చేయడం సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పల నాయుడు ల ను ఎంపీ చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యం అని ఎమ్మె ల్యే బేబినాయన కొనియాడారు. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు,ఆలయాలకు వేల ఎకరాలను దారాదత్తం చేసిన అశోక్ గజపతిరాజు ని గత వైసీపీ ప్రభుత్వం మానసిక ఒత్తిడికి గురిచేసి అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేసి అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు అవమానీయ వాక్యాలు వాడారని అటువంటి వారిని కూడా ఏరోజు దూషించే ప్రయత్నం చేయలేదని అన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదు అని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.గత టీడీపీ ప్రభుత్వం తీసుకొొచ్చి న పరిశ్రమలను కూ డా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందని ఆయన అన్నారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పనులు దూసుకుపోతుందని ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్ కాగ్నిజెంట్ గూగుల్ డేటా సెంటర్లు విశా ఖకు తరలివచ్చా యని అన్నారు. విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్,భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్,విశాఖ రైల్వే జోన్ ఇలా ఒక్క ఏడాదిలోని సాధించామన్నారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆద రణ అభిమానానికి నిదర్శనమని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.ఈ విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు నాయకులు పాల్గొన్నారు.

---

## ఉత్తరాంధ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు



సీతంపేట జూలై 27 (ఎల్లో సింగం)
ఉత్తరాంధ్రకు సరైన గుర్తింపు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుంది.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెనుకబడిన ఉత్తరాంధ్రకు పెద్దపీట వేయడం జరిగింది.మన్యం ప్రాంతంలో మారుమూల ప్రాంతాలలో కూడా రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది.ఉత్తరాంధ్రలో రాజకీయంగా నాయకులకు సరియైన గుర్తింపునిచ్చి సముచిత స్థానం కల్పించడం జరిగింది.గత వైసిపి ప్రభుత్వ బానిస సంకెళ్ల నుంచి స్వేచ్ఛ ప్రజా పాలనకు బాటలు వేయడం జరిగింది.విశాఖ కేంద్రంగా ఐ టి హబ్, మరెన్నో కొత్త పరిశ్రమలను ఆహ్వానించి ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది.గత పాలకులు ఉత్తరాంధ్రను అభివృద్ధి కాకుండా, ఉత్తరాంధ్రలో ఉన్న వనరులను దోచుకొని ఉత్తరాంధ్రకు వైసిపి తీరని అన్యాయం చేసింది.ఉత్తరాంధ్రను తమ సొంత జాగీరుగా సాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి వంటి సామంత రాజులను దిగుమతి చేసి ఉత్తరాంధ్ర నాయకులకు వైసీపీ చిన్న చూపు చూసింది.కానీ కూటమి ప్రభుత్వంలో అశోక్ గజపతిరాజు గారిని గోవా గవర్నర్ గా, రామ్మోహన్ నాయుడు ని కేంద్ర మంత్రిగా, పల్లా శ్రీనివాస్ ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉత్తరాంధ్ర నాయకులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ.గతంలో ఆంధ్ర యూనివర్సిటీ కి బానిసత్వం చేయడానికి పాద సేవకు వచ్చిన వైసిపి నాయకులు నేటి ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛగా సమస్యలపై చర్చించేందుకు వస్తున్నారు.రానున్న కాలంలో ఉత్తరాంధ్రకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుంది.ఉత్తరాంధ్ర పై వైసీపీ ది సవతి తల్లి ప్రేమ అయితే, కూటమి పార్టీలు కన్నతల్లిలా ఆదరిస్తున్నాయి.ఉత్తరాంధ్రలో గతంలో హుదూద్,తిత్లి వంటి తుఫానులతో అతలాకుతలమైతే చంద్రబాబు ఎంతో పట్టుదలతో ఒక రూపం తీసుకుని వచ్చారు.విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, విశాఖ మెట్రో, కేంద్రీయ విద్యాసంస్థలు కోస్టల్ కారిడార్ వంటివి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్రను మరింత ముందుకు తీసుకుని వెళ్తాం.

---

## చంద్రబాబు సారధ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం

### రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్



రంపచోడవరం జూలై 27( ఎల్లో సింగం ప్రతినిధి )::
ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడ నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్నా విషయం మరోసారి స్పష్టమైందనీ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నం బాబు రమేష్ ఓ ప్రకటనలో తెలియజేశారు.. ఆయన మాట్లాడుతూ వెనకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజునీ గోవా గవర్నర్ గా పదవి రావడం.. కింజరపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర విమానయన మంత్రులు చేయడం సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిసే అప్పలనాయుడు ఎంపీగా చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమన్నారు.. అంతేకాకుండా అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటిదని.. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు ఆలయాలకు వేల ఎకరాలు ధర దత్తం చేసిన అశోక్ గజపతిరాజుని గత వైసిపి ప్రభుత్వం మానసికక్షోభ కు గురిచేసింది అన్నారు. నీతి నిజాయితీలకు నిలువుటద్దంలో ఉన్న అశోక్ గజపతిరాజుని అక్రమ కేసులు పెట్టి వేధించడంతోపాటు వెధవ, యూజ్లెస్ ఫెలో, అంటూ అవమానించారన్నారు.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడి నాయకులకు గౌరవం ఇవ్వలేదని ఇక్కడ ప్రజల అభివృద్ధిని పట్టించు కోలేదన్నారు.. గత టిడిపి ప్రభుత్వం తీసుకొొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టిసిఎస్, కాగ్నిజంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయన్నారు. విశాఖలో ఐటీసేజ్, ఎన్ టి పి సి గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్ విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్రకు ఒక్క ఏడాదిలోనే సాధించారనీ.. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ అభిమానానికి నిదర్శనం అని ఈ సందర్భంగా కొనియాడారు...

---

## సంక్షేమం పాలన అందించడమే కూటమి ధ్యేయం - ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి ఎల్లో సింగం ప్రతినిధి
సంక్షేమం అభివృద్ధి పాలన అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన పేర్కొన్నారు.ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బేబినాయన, మరియు బుడా చైర్మెన్ తెంటు లక్ష్మ నాయుడు లు కలిసి బొబ్బిలి మండలంలో బంకురువలస గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే బేబినాయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి బొబ్బిలి మండలంలో బంకురువలస గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే బేబినాయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళికూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, అల్లు కిషోర్, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, కెఎస్ఎస్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



# రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న గ్రామస్థాయి వ్యవసాయ యంత్ర సర్వే

## -వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు, ఐఏఎస్



విజయవాడ, జూలై 27/(ఎల్లో సింగం) ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వ్యవసాయ యంత్రాల సమగ్ర సర్వేను త్వరలో ప్రారంభించి ఈ నెల ఆగస్టు 31వ తేదీలోపు పూర్తిచేయాల్సిందిగా వ్యవసాయ అధికారులను ఆదేశించినట్లు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తెలిపారు. ఈ సర్వేను రైతు సేవా కేంద్రాల (%=ాఖం%) వ్యవసాయ సహాయకులు నిర్వహించనున్నారు. ఇది రైతులు, సంస్థలు, %ఖీూ%లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (%ూాజూ%), ప్రైవేట్ సంస్థల వద్ద ఉన్న యంత్రాలను %-% అవి రాయితీపై లేదా స్వయంగా కొనుగోలు చేసినదే అయినా సర్వే చేయడం జరుగుతున్నదని తెలిపారు.మీడియాతో మాట్లాడుతూ %ౌ%"ఈ సర్వే ద్వారా పంట విస్తీర్ణం,పంట కాలం ఆధారంగా గ్రామ స్థాయిలో అవసరమయ్యే వ్యవసాయ యంత్రాల లభ్యతను అంచనా వేస్తాం. ఇది మూస ధోరణి లో కేటాయింపు విధానంగా కాకుండా, గ్రామ అవసరాల ఆధారంగా ప్రత్యేక బడ్జెట్ ప్రణాళికలు రూపొందించేందుకు దోహదం చేస్తుంది."ఈ సర్వేలో యంత్రాల యజమాన్యం, వినియోగం,వాటి వాడకపు పరిస్థితి వంటి వివరాలు సేకరించబడతాయి. ఇవి వాస్సర్ లాబ్స్ రూపొందించిన ఎపిఎయిమ్స్ 2.0 వెర్షన్ లోని వ్యవసాయ సమాచార యాజమాన్య వ్యవస్థ (%ఖీవీ×ూ%) లోకి డిజిటల్ రూపంలో అనుసంధానించబడతాయి . దీని ద్వారా యంత్రాల ప్రణాళిక, పర్యవేక్షణ మరియు బడ్జెట్ కేటాయింపులలో నాణ్యత కు సాధ్యమవుతుంది.డిల్లీ రావు వెల్లడించిన ముఖ్య ఉద్దేశాలు: వ్యక్తిగత, సంస్థాగత, రైతు సేవా కేంద్రాల స్థాయిలో యంత్రాల వివరాలను డిజిటల్ జాబితా తయారీ. పంట సీజన్, వ్యవసాయ వాతావరణ పరిస్థితుల ప్రకారం యంత్రాల అవసరం ను గుర్తించటం , అందుబాటు లో వున్న పరికరాలను బేరీజు చేస్తూ విశ్లేషణ.కస్టమ్ హైరింగ్ సెంటర్లు (%జఎజం%) కు డేటాను అనుసంధానం చేయటం నిరుపయోగంగా ఉన్న లేదా తక్కువగా వినియోగించే యంత్రాలను గుర్తించి వాటిని పునర్వినియోగానికి వాడకం డేటాను అనుసంధానం చేయటం నిరుపయోగంగా ఉన్న లేదా తక్కువగా వినియోగించే యంత్రాలను గుర్తించి వాటిని పునర్వినియోగానికి వాడకం .రాయితీపై యంత్రాల సరఫరా వంటి పాలసీ రూపకల్పనకు మద్దతు.వ్యవసాయ యాంత్రీకరణ సబ్ మిషన్ పథకం (%ూహీూవీ%), పీఎం-కిసాన్ వంటి కేంద్ర పథకాలతో అనుసంధానం.నేల తయారీ ,నీటి నిర్వహణ (డ్రిప్, స్ప్రింక్లర్), పిచికారి పరికరాలు ,కోత, కోత అనంతర పరికరాలు తదితర వివరాలను సేకరణ చెబట్టడం జరుగుతుంది .డైరెక్టర్ గారు చివరగా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలోని లక్ష్యం మరియు ఆకాంక్ష ప్రకారం, %వ-జఎజ% ప్లాట్‌ఫారంతో ఈ సర్వే సమాచారాన్ని అనుసంధానం చేసి, రైతులు యంత్రాలను యూబర్ తరహా విధానంలో బుక్ చేసుకునే విధానాన్ని అమలు చేయడంపై దృష్టి కేంద్రీకరించామని తెలిపారు .భవిష్యత్ ప్రణాళికలు కూడా వెల్లడించారు: %ఖీవీ×ూ% సర్వే డేటాను కృతిమ మేధస్సు (%ూ×%) ఆధారిత పంట సలహా వ్యవస్థలతో అనుసంధానం.%జఎజ% సేవలకు నిజ సమయ బుకింగ్, చెల్లింపు ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయటానికి దోహద పడుతుంది .డ్రోన్ ఆధారిత స్ప్రేయింగ్ యంత్రాల విస్తరణకు ఉపయోగపడుతుంది.చివరిగా, డిల్లీ రావు వ్యవసాయ యంత్రాల సర్వేను'భవిష్యత్తు అవసరాల దృష్టితో రూపొందించిన వ్యవసాయ డిజిటల్ పథకం"గా పేర్కొన్నారు. ఇది సమర్థవంతమైన వనరుల వినియోగం, ఆధునిక యంత్రాల ప్రవేశం ద్వారా రైతులకు ఉపయోగపడే కీలక అడుగు అని అభివర్ణించారు.జిల్లా వ్యవసాయ అధికారులు ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా ఆగస్టు 31 నాటికి పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

# నీళ్లు ఇచ్చే కార్మికులు... జీతాలు లేక నిస్సహాయులు!

## 19 నెలల నిర్లక్ష్యం -ప్రభుత్వం స్పందించాల్సిన సమయం ఇదే!

సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కార్మికులకు గత 19 నెలల నుండి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు చిన్న భిన్నం అవడంతో వారికి న్యాయం జరగాలని, ప్రజలకు మంచినీరు అందించాలని ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు కృతజ్ఞతలుగత 20 రోజుల నుండి కార్మికులు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నో వ్యయ,ప్రయాసలకోర్చి రాజమండ్రిలో %=ఔ% ఆఫీస్ వద్ద న్యాయం కోసం సమ్మె చేస్తున్నా పాలకులనుండి గాని, సంబంధిత అధికారులనుండి గాని ఏ విధంగానూ స్పందన లేకపోవడం చాలా బాధాకరం...కార్మికులకు న్యాయం జరగడం కోసం,ప్రజలకు సత్యసాయి తాగునీరు రప్పించడం కోసం సమస్య తీవ్రతను తెలియజేస్తూ ప్రజాగళం ప్రభుత్వానికి చాలా బలంగా వినిపించాల్సిన అవసరం ఎంతో ఉందికార్మికులకు జీతాలు రావాలన్నా... ప్రజలకు మంచినీరు అందాలన్నా.... మన మీడియా మిత్రుల సహాయ సహకారాలు ద్వారానే జరగాలి??లిరేపు ఉదయం 10 గంటలకు గోకవరం డ్రైవర్స్ కాలనీ వద్ద సత్యసాయి ట్యాంకు వద్ద కార్మికుల జీతాల కోసం... ప్రజల దాహార్తి తీర్చడం కోసం... కార్మికులతో, మహిళలతో జరిగే నిరసన మరియు ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసుల నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"ద్వారా సమస్య తీవ్రత గురించి సంబంధిత అధికారులతో చర్చించు కార్యక్రమంలో పాల్గొని సమస్య పరిష్కారానికి మీ అందరి సహాయ సహకారాలు అందించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను..

# రౌడీషీటర్ లకు, సస్పెక్ట్ లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ అధికారులు



విజయవాడ, జూలై 27/(ఎల్లో సింగం) ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు ఈ రోజు పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల మరియు టాస్క్ ఫోర్స్ కార్యాలయం లలో అయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా %డ% ఆర్డర్ మరియు క్రైమ్ సస్పెక్ట్ లకు మరియు చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ%ౌ%..ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి మరియు ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# నేడు బి. ఆర్. డి హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్



కుప్పం: జూలై 27/(ఎల్లో సింగం) ఆధ్వర్యంలో బ్రెయిన్స్ హాస్పిటల్ మరియు అల్టియస్ హాస్పిటల్ బెంగళూరు వారిచే ఉచిత గుండె, న్యూరో మరియు ఈ. ఎన్. టి. శిబిరం దిగ్విజయంగా జరిగింది. ఈ శిభిరానికి 200 మందికి పైగా హాజరు అయ్యారు. వారిలో 25 మందికి ఉచిత గుండె %డ% న్యూరో శస్త్రచికిత్సకు సిఫార్సు చేయడం జరిగింది అదేవిదంగా ఉచితంగా ఈ సి జి %డ% 2డి ఎకో పరీక్షలు చేసి అవసరమైన వాళ్లకి ఉచితంగా మందులు పంపిణీచేశారు. . ఈ సందర్భంగా బి. ఆర్. డి హాస్పిటల్ అధినేత డా. సురేష్ బాబు మరియు లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ కుప్పం ప్రాంత ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలానే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కుప్పం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్య కుప్పంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు . అలాగే బ్రెయిన్స్ హాస్పిటల్ మరియు అల్టియస్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. హరికిరణ్, డా. నితిన్, లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, సెంథిల్ కుమార్, శివ ప్రసాద్, చరణ్, ప్రసాద్, డా. కృష్ణమూర్తి డా. వరదరాజులు , పి ఆర్ ఓ లు రాజకుమార్, పురుషోత్తం,మణి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



తిరుమల,ఆంధ్ర ప్రదేశ్‌ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయా నంద్ దంపతులు ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వెంక టేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈ ఓ వెంకయ్య చౌదరి ప్రధాన కార్యదర్శి కి శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in